# క్రై కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం — తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 93 గుంటూరు, శనివారం 13- 12 - 2025 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రై కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రధాని మోదీ



**అల్లూరి సీతారామరాజు జిల్లా, డిసెంబరు12** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం తులసిపాకలు ఘాట్ రోడ్‌లో ఇవాళ(శుక్రవారం) తెల్లవారు జామున బస్సు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 10 మంది మృతిచెందగా.. 20మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో మృతిచెందిన వారి వివరాలను అధికారులు వెల్లడించారు. అల్లూరి జిల్లా బస్సు ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ బస్సు ప్రమాదంలో ప్రాణనష్టం సంభవించడం చాలా బాధాకరమని తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో బాధితులు, వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు.

**మృతుల వివరాలివే..**

శ్రీ కళా,సునందా, శివశంకర్ రెడ్డి, ఉమారెడ్డి, కృష్ణ కుమారి, రఘురామధు, పొంగుల ప్రసాద్

ఇంకా 2 మృతదేహాలు గుర్తించాల్సి ఉందని అధికారులు తెలిపారు.

## జనవరిలో విశాఖలో

# పండగే...పండగ...

**అమరావతి, డిసెంబర్ 12 క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాబోయే వారం రోజుల్లో విశాఖలోని అందాలను చేసేందుకు వెళ్లే పర్యాటకు ఇదో గుడ్‌న్యూస్ అనే చెప్పవచ్చు. ఎందుంకటే తొమ్మిది రోజులపాటు విశాఖ తీరంలో టూరిస్టుల పండుగకు ముహూర్తం ఫిక్స్ అయింది. జనవరి 23 నుండి 31 వరకు విశాఖ ఉత్సవ్ పేరుతో బీచ్ ఫెస్టివల్ నిర్వహించనున్నట్టు పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు కూడా మొదలైనట్టు తెలిపారు. వచ్చే ఏడాది ఫస్ట్ మంత్ ఎండింగ్లో తొమ్మిది రోజులపాటు నాన్ స్టాప్ ఫెస్టివల్ ఏర్పాట్లు చేస్తున్నారని. పర్యాటకులకు సరికొత్త అనుభూతి కల్పించేలా ఎంటర్టైన్మెంట్, ఫుడ్ తో పాటు దేశ విదేశీ టూరిస్టులకు ఆకట్టుకునేలా బీచ్ ఫెస్టివల్ కు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని ఆయన అన్నారు.శుక్రవారం విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిపై విశాఖలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన తొలి సమీక్ష సమావేశంలో విశాఖ ఉత్సవ్ - బీచ్ ఫెస్టివల్ పోస్టర్‌ను సీఎం చేతుల మీదుగా మంత్రి కందుల దుర్గేష్ ఆవిష్కరింప చేశారు. సీఎం చంద్రబాబు,




డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, రాష్ట్ర పర్యాటక రంగంపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ కార్యక్రమం ఏర్పాటు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలిపారు. ఈ క్రమంలో విశాఖను అంతర్జాతీయ టూరిజం కేంద్రంగా తీర్చిదిద్దాలని నిర్ణయించామని వెల్లడించారు. ఈ సందర్భంగా విశాఖ ఉత్సవ్ ను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. త్వరలోనే స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిపి విశాఖ ఉత్సవ్ పై కమిటీ ఏర్పాటు చేసి మీటింగ్ నిర్వహించి దిశా నిర్దేశం చేస్తామన్నారు. బీచ్ ఫెస్టివల్ ను ఒక పెద్ద ఈవెంట్ గా నిర్వహించి పర్యాటక రంగానికి మరింత ప్రాచుర్యం కల్పిస్తామని స్పష్టం చేశారు మంత్రి దుర్గేష్. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి జరుగుతోందన్నారు. కూటమి ప్రభుత్వంలో పర్యాటక ఉత్సవాలను ఘనంగా నిర్వహిసస్తూ పెద్ద ఎత్తున ప్రచారం కల్పిస్తున్నామన్నారు.

## అల్లూరి సీతారామరాజు జిల్లా బస్సు ప్రమాదం..



**అల్లూరి సీతారామరాజు జిల్లా, డిసెంబరు12** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం తులసిపాకలు ఘాట్ రోడ్‌లో బస్సు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 10 మంది మృతిచెందగా.. 20మందికి తీవ్ర గాయా లయ్యాయి. ఈ ఘటనపై స్థానికులు పోలీ సులకు సమాచారం అందజేశారు. సమా చారం అందగానే పోలీసులు హుటా హుటిన సంఘటన స్థలానికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను వెంటనే చింతూరు, రంపచోడవరం ఏరియా ఆస్పత్రు లకు తరలించి వైద్యం అందిస్తున్నారు. ఈప్రమా దానికి కారణమైన బస్సు విగ్నేశ్వర ట్రావెల్స్‌కు చెందినదిగా గుర్తించారు. అరకు నుంచి అన్నవరం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో బస్సులో 37 మంది ప్రయాణికులు ఉన్నారు.

ఈ ఘటనపై సీఎం చంద్రబాబు విచారం..బస్సు ప్రమాద ఘటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల

2 లో

## విశాఖకు 5 లక్షల ఐటీ ఉద్యోగాలే లక్ష్యం




**విశాఖపట్నం, డిసెంబర్ 12:** అంతర్జాతీయ స్థాయి దిగ్గజ ఐటీ కంపెనీ విశాఖలో అడుగుపెట్టడం చారిత్రాత్మక మైలురాయి అని ఐటీ మంత్రి నారా లోకేష్ అన్నారు. శుక్రవారం నాడు విశాఖలో కాగ్నిజెంట్ సహా 9 ఐటీ కంపెనీల శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. విజన్ వాస్తవ రూపం దాలిస్తే కాగ్నిజెంట్ లాంటి ప్రతిష్టాత్మక సంస్థలుగా మారతాయన్నారు. 2025 దావోస్‌లో కలిసి కాగ్నిజెంట్‌ను విశాఖకు ఆహ్వానించామని.. ఇప్పుడు మళ్లీ దావోస్‌కు వెళ్లకముందే ఆ సంస్థ ఇక్కడ కార్యకలాపాలు ప్రారంభించిందని తెలిపారు. నూతన కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేసిందని అన్నారు. ప్రోత్సాహకంగా ఎకరా భూమిని 99 పైసలకు ఇస్తామని వారికి హామీ ఇచ్చామని.. ఆ మేరకే వారికి భూమి ఇచ్చామని వెల్లడించారు. సీఎం చంద్రబాబుకు 11 నెలలు అంటే సుదీర్ఘ కాలం అని.. ఆయనకు రియల్ టైమ్‌లో నిర్ణయాలు జరగాలని ఆశిస్తారని చెప్పుకొచ్చారు సీఎం చంద్రబాబు కేబినెట్‌లో మంత్రులందరం స్వేచ్ఛగా రాష్ట్ర అభివృద్ధికి అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. విశాఖపట్నం ఐటీ, జీసీసీ కేంద్రంగా మారుతుందని.. విశాఖ ఎకనామిక్ రీజియన్ కూడా ఈ ప్రాంత అభివృద్ధిని మారుస్తుందని పేర్కొన్నారు. వై నాట్ వైజాగ్ అనే ప్రశ్న ఉదయించేలా ఐటీ కంపెనీలు, పరిశ్రమల్ని ఈ ప్రాంతానికి ఆహ్వానిస్తున్నామన్నారు.ఆర్సెలార్ మిట్టల్ లాంటి ప్రతిష్టాత్మక సంస్థ ఈ ప్రాంతానికి వస్తోందని మంత్రి తెలిపారు. గతంలో హైదరాబాద్‌లో ఊరు చివరగా జూబ్లిహిల్స్ చెక్ పోస్టు ఉండేదని... ఇప్పుడు అక్కడ చెక్ పోస్టు కాదు అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలకు ప్రతీకగా మెట్రో స్టేషన్ ఉందన్నారు. తమ ముఖ్యమంత్రి ఓ జీపీఎస్ అని.. నిరంతరం అందరినీ అభివృద్ధి వెంట పరుగులు పెట్టిస్తారని అన్నారు. రాష్ట్రంలో పెట్టిన ప్రతీ ప్రాజెక్టునూ ప్రభుత్వ ప్రాజెక్టుగా భావించి చేయూత అందిస్తామని చెప్పామని... ఇప్పుడు కాగ్నిజెంట్‌కు కూడా అదే స్థాయి ప్రోత్సాహం అందిస్తామని స్పష్టం చేశారు.కాగ్నిజెంట్‌లో పనిచేసే ఉద్యోగులంతా విశాఖ

2 లో


## అంధ మహిళా క్రికెటర్లకు ఒక్కొక్కరికీ రూ. 5 లక్షలు,,



ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దాతృత్వం గురించి తెలిసిందే. ఇప్పటికే చాలా సందర్భాల్లో దానాలు, విరాళాలు ఇచ్చి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. తాజాగా మరోసారి పవన్ కళ్యాణ్ తన దాతృత్వం చాటుకున్నారు. ప్రపంచ కప్ గెలిచిన భారత అంధ మహిళా క్రికెట్ జట్టు సభ్యులకు ఉపముఖ్యమంత్రి తన వ్యక్తిగతంగా సహాయం చేశారు. తన సొంత డబ్బులతో జట్టులోని సభ్యులకు రూ. 5 లక్షల చొప్పున, శిక్షకులకు రూ.2 లక్షల చొప్పున చెక్కులను పవన్ కళ్యాణ్ అందజేశారు

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంగళగిరిలోని తన క్యాంప్ కార్యాలయంలో అంధ క్రికెటర్లను కలిశారు. ట్రైనర్స్‌తో పాటు సహాయక సిబ్బంది కూడా పవన్ కలిశారు. అంధ మహిళా క్రికెట్ జట్టుతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన పవన్ కళ్యాణ్.. వారు సాధించిన విజయానికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా చెక్కులు అందజేశారు. అనంతరం మహిళా క్రికెటర్లకు పట్టుచీర, శాలువాతో పాటు ప్రత్యేక జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీతో కూడిన వస్తువుల్ని బహుమతిగా ఇచ్చారు.

## సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన ఖరారు..



**అమరావతి, డిసెంబర్ 12:** ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు న్యూఢిల్లీ పర్యటన ఖరారైంది. డిసెంబర్ 18, 19 తేదీల్లో ఆయన న్యూఢిల్లీలో పర్యటించ నున్నా రు. ఈ నెల 18వ తేదీ సాయంత్రం 5.00 గంటలకు వెలగపూడి సచివాలయంలోని హెలి ప్యాడ్ నుంచి విజయవాడ ఎయిర్‌పోర్టుకు చేరు కుంటారు. సాయంత్రం 5.30 గంటలకు ఎయిర్ పోర్టు నుంచి ఢిల్లీకి సీఎం చంద్రబాబు బయలు దేరి వెళ్లనున్నారు. ఆ రాత్రి వన్ జనపథ్ లో ఆయన బస చేయనున్నారు. 19వ తేదీ సాయం త్రం 6. 40 గంటలకు ఢిల్లీ నుంచి తిరిగి విజయవాడకు సీఎం చంద్రబాబు బయలుదే రను న్నారు.

2 లో


## టీడీపీ నేత సంచలన కామెంట్స్..



2 లో

## సోషల్ మీడియాలో ట్రోలింగ్స్.. హైకోర్టును ఆశ్రయించిన పవన్ కల్యాణ్

**న్యూఢిల్లీ:** ఈ మధ్య కాలంలో సోషల్ మీడియా వాడకం విపరీతంగా పెరిగిపోయింది. అయితే, సోషల్ మీడియా అతి వాడకం వల్ల ఎక్కువ శాతం మంది జీవితాలు అగమ్యగోచరంగా తయారు అయ్యాయి. సోషల్ మీడియాకు అడిక్ట్ అయిపో యిన జనం జీవితాలను నాశనం చేసుకుంటు న్నారు. కొంతమంది సోషల్ మీడియాను అడ్డాగా చేసుకుని సెలెబ్రిటీలపై దారుణమైన పోస్టులు పెడుతున్నారు. అసభ్యకరమైన పోస్టులతో పెచ్చు మీరి విలయతాండవం చేస్తున్నారు. సెలెబ్రిటీల



పర్సనల్ విషయాలపై కూడా పోస్టులు పెడుతు న్నారు. వారి పరువుకు భంగం కలిగించే లా ప్రవర్తిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సెలెబ్రిటీలు కోర్టులను ఆశ్రయిస్తున్నారు.

## అల్లూరి సీతారామరాజు జిల్లా బస్సు ప్రమాదం..

చేశారు. భద్రా చలం నుంచి అన్నవరం వెళ్తున్న యాత్రికుల ప్రైవేటు బస్సు లోయలో పడిందని తెలిపారు. ఈ ఘటనలో పలువురు మృతిచెందడంపై విచారం వ్యక్తం చేశారు. బస్సు ప్రమాదం, క్షతగాత్రులకు అందుతున్న సాయంపై అధికారులతో మాట్లాడారు ముఖ్యమంత్రి.

ఈ బస్సులో మొత్తం 35 మంది ప్రయాణికులు ఉన్నారని... పలువురు మృతిచెందగా... గాయపడిన వారిని చింతూరు ఆస్పత్రికి తరలించామని తెలిపారు అధికారులు. తీవ్రంగా గాయపడిన వారిని మెరుగైన వైద్య చికిత్స కోసం ఇతర ఆస్పత్రులకు తరలిస్తున్నట్లు అధికారులు వివరించారు. ఉన్నతాధికారులు తక్షణం ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని.. బాధితులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

## అంధ మహిళా క్రికెటర్లకు ఒక్కొక్కరికీ రూ. 5 లక్షలు,,

ఈ సందర్భంగా అంధ మహిళా క్రికెట్‌ను ఆదరించాలని పవన్ కళ్యాణ్ అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు విజ్ఞప్తి చేశారు. వారికి ప్రత్యేక సదుపాయాలు కల్పించి అన్ని రకాలుగా అండగా నిలవాలన్నారు. ప్రపంచ కప్ గెలిచిన జట్టులో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారిణులు.. కెప్టెన్ దీపిక, పాంగి కరుణా కుమారి ఉండటం తనకెంతో ఆనందాన్ని కలిగించిందని పవన్ కళ్యాణ్ అన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారిని అల్లూరి జిల్లాకు చెందిన క్రీడాకారిని కరుణ కుమారి.. తన గ్రామ సమస్యలను ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించారు. కాగా, జట్టు కెప్టెన్ దీపిక కూడా తమ గ్రామ సమస్యలు తెలిపారు. ఆమె సత్యసాయి జిల్లా హేమావత్ పంచాయతీ తంబలహట్టి తండాకు చెందినవారు. తమ గ్రామానికి రహదారి సౌకర్యం కావాలని దీపిక విజ్ఞప్తి చేశారు. ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను పవన్ కళ్యాణ్ ఆదేశించారు.

ఇదొక్కటే కాదు అనేక సందర్భాల్లో ప్రజలకు అండగా నిలబడ్డారు పవన్ కళ్యాణ్. 2024 ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన తర్వాత పవన్ కళ్యాణ్.. భారీగా విరాళాలు అందజేశారు. దీనికి సంబంధించి ఓ అభిమాని చేసిన ట్వీట్ గతంలో వైరల్ అయింది. దాని ప్రకారం నంద్యాల జిల్లాలోని కొణిదెల గ్రామానికి పవన్‌కల్యాణ్ రూ.50 లక్షలు విరాళంగా అందజేశారు. తలసేమియా బాధితుల కోసం ఎన్టీఆర్ ట్రస్టుకు రూ.50 లక్షలు విరాళంగా అందజేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో వరదలు సంభవించిన సమయంలోనూ రెండు తెలుగు రాష్ట్రాలకూ రూ.6 కోట్లు విరాళంగా అందజేశారు. ఇలా మరెన్నో సందర్భాల్లో పవన్ కళ్యాణ్ తన సొంత డబ్బులతో సహాయం చేసి ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు.

## విశాఖకు 5 లక్షల ఐటీ ఉద్యోగాలే లక్ష్యం

బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని సూచించారు. 5 లక్షల ఐటీ ఉద్యోగాలు ఈ ప్రాంతానికి వచ్చేలా తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ భారత్‌ను అభివృద్ధిబాటలో నడుపుతుంటే ఏపీని సీఎం చంద్రబాబు నాయుడు పురోగతి బాట పట్టిస్తున్నారని అన్నారు. వారిరువురూ 25 ఏళ్ల వయస్సున్న యువకుల్లా దేశ, రాష్ట్రాభివృద్ధికి పనిచేస్తున్నారని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

## సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన ఖరారు..

అయితే 18వ తేదీ రాత్రి.. కేంద్రం లోని పలువురు కీలక నేతలతోపాటు.. ఉన్నత స్థాయి అధికారులను సీఎం చంద్రబాబు సమావేశమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే 19వ తేదీ కూడా పలువురు కేంద్రమంత్రులతో భేటీ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఏపీకి సంబంధించిన పలు పెండింగ్ ప్రాజెక్టులు, రాష్ట్రానికి అవసరమైన కేంద్ర నిధులు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అనుమతులతోపాటు ఆమోదం అంశాలపై వారితో సీఎం చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

మరోవైపు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 19వ తేదీతో ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో ఆ ముందు రోజు సీఎం చంద్రబాబు నాయుడు న్యూఢిల్లీ చేరుకోనున్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.

## టీడీపీ నేత సంచలన కామెంట్స్..

అమరావతి: 'జగన్ ఆంధ్ర గూండారాజ్ మాత్రమే కాదు... మాఫియా డాన్ కూడా' అని టీడీపీ అధికార ప్రతినిధి మహాసేన రాజేశ్‌విమర్శించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 'బోరుగడ్డ అనీల్ రాష్ట్రం కోసమో, దేశం కోసమో పనిచేసిన వ్యక్తి కాదు. కేవలం ఓ రౌడీషీటర్. అలాంటి వ్యక్తిని బెయిల్‌పై జగన్ బయటకు తీసుకొచ్చి అంత ప్రేమ చూపడంలో మర్మం ఏమిటో? తల్లి చెల్లి అని తేడా లేకుండా బూతులు మాట్లాడే వ్యక్తిని బెయిలుపై బయటకు తీసుకురావాల్సిన అవసరం ఏమిటో జగన్ చెప్పాలి' అని రాజేశ్ డిమాండ్ చేశారు.

డ్రగ్స్ ముఠాకు జగన్ అండ: మేడా రాష్ట్రంలో డ్రగ్స్ ముఠాలను జగన్ పెంచి పోషిస్తున్నారని టీడీపీ అధికార ప్రతినిధి మేడా విజయశేఖర్ రెడ్డి విమర్శించారు. '2019-24 మధ్య ఐదేళ్లలో రాష్ట్రంలో కల్తీ మద్యం, డ్రగ్స్‌ను విచ్చలవిడిగా సరఫరా చేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. వైసీపీ విద్యార్థి విభాగం నాయకుడు కొండారెడ్డి డ్రగ్స్ కేసులో పట్టుబడితే ఏదో చిన్న పిల్లాడు తెలియక చేశాడని జగన్ మాట్లాడారు. ఆయన డ్రగ్స్ ముఠాలకు ఏ స్థాయిలో సహకరిస్తున్నారో తెలుసుకోవడానికి ఆ మాటలే నిదర్శనం' అని మేడా అన్నారు.

## కాటిల్ షెడ్డును పరిశీలించిన పిడి సిద్దలింగమూర్తి

: క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ : కోసూరు మండలం పీసపాడు గ్రామ పంచాయతీలో నిర్మాణ దశలో ఉన్న క్యాటిల్ షెడ్ ను శుక్రవారం పరిశీలించారు పల్నాడు జిల్లా డ్వామా పిడి సిద్ధలింగమూర్తి ఆయన వెంట అధికారులు ఏపీడి సత్తెనపల్లి క్లస్టర్ ఏపీఓ,టిఏ ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు





## అధికారుల నిర్లక్ష్యం తో ప్రజలకు అవస్థలు

బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలో పందులు ఎక్కడపడితే అక్కడ చనిపోవడంతో దుర్వాసనతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. పట్టించుకోవాల్సిన అధికారులు పట్టనట్టుగా ప్రభుత్వ కార్యాలయానికి పరిమితమవుతున్నారు.

గత వారం నుండి సోషల్ మాధ్యమాలలో ప్రజల అవస్థలు తెలుపుకుంటున్నా అధికారులకు చలనం రానటువంటి పరిస్థితి

ప్రభుత్వ ఖజానాను ఖాళీ చేయడంలో ఉన్న దృష్టి ప్రజల సమస్యలు తీర్చడంలో కనిపించడం లేదు... దొరికిన కాడికి తోచుకుంటున్నారే తప్ప ప్రజల ఇబ్బందులు పట్టడం లేదు అంటూ అధికారుల తీరుపై ప్రజలు మండిపడుతున్నారు.

మండల అభివృద్ధి కార్యాలయం కూతవేటి దూరములో ఉన్నప్పటికీ మండల అభివృద్ధి అధికారి కూడా పట్టించుకోకపోవడం బాధాకరం

మండలంలో పంచాయతీ అధికారుల తీరు సెవిటోడి చెవిలో శంఖం ఊదినట్టుగానే ఉంటుంది అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు.

## ముఖ్యమంత్రి ని మర్యాద పూర్వకంగా కలసిన మండల అధ్యక్షులు.!!



పెద్దవడుగురు క్రైమ్ కౌంటర్ న్యూస్ డిసెంబర్ 12 రిపోర్టర్ సి. రాము:అనంతపురం జిల్లా పెద్దవడుగురు,కు చెందిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పామిరెడ్డి నాగేశ్వరెడ్డి తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరి లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు.

## సామ్రాజమ్మకు నివాళులర్పించిన కొమ్మాలపాటి శ్రీధర్



క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : పెదకూరపాడు నియోజకవర్గం పెదకూరపాడు గ్రామంలో చెరుకూరి సామ్రాజ్యం కొన్ని రోజుల క్రితం మరణించగా శుక్రవారం వారి పెద్దకర్మ కార్యక్రమ సందర్భంగా వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి నివాళులర్పించిన పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ నాయకులు తదితరులు

## ఆహార కమిషన్ సభ్యురాలు అకస్మిక తనిఖీ.??



పెద్దవడుగురు క్రైమ్ కౌంటర్ న్యూస్ డిసెంబర్ 12 రిపోర్టర్ సి. రాము: అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండల కేంద్రంలో లక్షుంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు కేజీబీవీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు గంజిమాల దేవి తనిఖీ చేశారు ముందుగా లక్షుంపల్లి పాఠశాలలో అనంతరం కేజీబీవీ పాఠశాలలో స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్ ను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల తో మాట్లాడి మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా లేదా భోజన సదుపాయం నాణ్యతగా ఉన్నది లేనిది సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టోర్ రూమ్ లో నిత్య అవసర సరుకులు, చిక్కీలు పరిశీలించి పాఠశాలకు సరఫరా చేస్తున్న నిత్యవసర సరుకుల్లో నాణ్యత పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు శేషాచలం కేజీబీవీ ఎస్.ఓ ఉష ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ మల్లారెడ్డి,ఎంఈఓ లు రాముడు,గురు ప్రసాద్ జిసిడివో కవిత,లక్షుంపల్లి ప్రధానోపాధ్యాయులు శేషాచలం, ఎస్ ఓ ఉష, మండల సిఆర్పి లు రామంజి, తిరుమల,మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో తగ్గును పూర్చిన తెదేపా యూత్ నాయకులు,??



పెద్దవడుగురు, క్రైమ్ కౌంటర్ న్యూస్ డిసెంబర్ 12 రిపోర్టర్ సి. రాము: మండల కేంద్రమైన పెద్దవడుగూరు నేసే కాలనీ వద్ద ఉన్న పాఠశాలలో తగ్గ ఉండటంతో తెదేపా యూత్ నాయకులు దాదాపు పది ట్రాక్టర్ల మట్టిని వేసి జెసిబి తో చదును చేశారు ఈ సందర్భంగా తెదేపా యూత్ నాయకులు మాట్లాడుతూ పాఠశాల హెచ్ఎం గంగరాజు కు తెలపడంతో దాని స్పందించిన ఆవులాం పల్లి పి శివ టి శివ కలసి దాదాపు పది ట్రిప్పుల మట్టిని తోలించి తగ్గ ఉన్న వాటిని మిట్ట వచ్చేటట్టు చేశారు ఈ సందర్భంగా హెచ్ఎం వారికి కృతజ్ఞతలు తెలిపారు

## గ్రామాలలోనే సమస్యలకు చెక్ ఎమ్మెల్యే ప్రవీణ్





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు బెల్లంకొండ న్యూస్ : బెల్లంకొండ మండలం నందిరాజుపాలెంలో ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలపర్యటనలో పాల్గొన్న పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ గ్రామ ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని సత్వరమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నా ఎమ్మెల్యే ప్రతి ఒక్కరి సమస్యను తెలుసుకోని వెంటనే గ్రామాలలోని రచ్చబండ వద్దె పరిష్కారం . గ్రామాలలో పూర్తిస్థాయి మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు.సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించాలన్న ఎమ్మెల్యే.కూటమి ప్రభుత్వ పాలన పై ప్రజలు సంతృప్తితో ఉన్నారన్న చెప్పిన ఎమ్మెల్యే.కార్యక్రమంలో గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ వెన్నా సాంబశివ రెడ్డి , బీసీ నాయకులు గుంజా గంగారావు, ఎమ్మార్వో, ఎండిఓ మండల పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# ఎమ్మెల్యే ఆదిమూలం స్వగ్రామంలో ఆకస్మిక తనిఖీలు

**ఉదయం 10.30 గంటల వరకు తాళాలు తీయని గ్రామ సచివాలయం**
**తీవ్ర అసహనంతో ఉన్నతాధికారుల దృష్టికి సమస్య**
**భీమునిచెరువులో తాను చదువుకున్న స్కూల్ ను తనిఖీ చేసిన ఎమ్మెల్యే**
**వంటగది, రికార్డులను పరిశీలించిన ఎమ్మెల్యే**




**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి:::కె రాఘవడిసెంబర్ 12,2025**ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్వగ్రామమైన నారాయణవనం మండలం లోని భీమునిచెరువు గ్రామ సచివాలయాన్ని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఉదయం 10.30 గంటలు కావస్తున్నా గ్రామ సచివాలయం తాళాలు తెరవకపోవడం తో ఎమ్మెల్యే తీవ్ర అసహనం వ్యక్తం చేయడంతో పాటు జడ్పీ సీఈఓ తో పాటు ఉన్నతాధికారులకు ఫోన్ చేసి సమస్యను వివరించారు.ఇలాంటి ఘటనలు తన స్వగ్రామంతో పాటు నియోజకవర్గంలో ఎక్కడా పునరావృతం కాకుండా చూడాలని జడ్పీ సీఈఓ, డి.ఎల్.పి.ఓ లకు ఎమ్మెల్యే సూచించారు.అక్కడ నుండి అదే గ్రామంలో తాను చదువుకున్న ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ చేశారు.పాఠశాలలో వంటగది తో పాటు రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులకు, వంట కార్మికులకు దిశ నిర్దేశం చేశారు.పాఠశాలలో వసతులు లేమి స్పష్టంగా కనిపించడం పై ఎమ్మెల్యే ఆదిమూలం ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పాఠశాలకు అవసరమైన వసతులకు నిధులు కేటాయించి వెంటనే ఏర్పాటు చేయాలని జడ్పీ సీఈఓ ను ఎమ్మెల్యే ఆదిమూలం ఫోన్ ద్వారా కోరారు అనంతరం క్లాస్ రూమ్ లోకి వెళ్ళి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యార్థులు చక్కగా చదువుకోవాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు హిత బోధ చేశారు.

## తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ ఈ రోజు సాయంత్రం వెంకటగిరి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ .



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి:::కె రాఘవడిసెంబర్ 12,2025**స్టేషన్‌లో కేసుల పురోగతి, సిబ్బంది విధినిర్వహణ, రికార్డుల నిర్వహణ, స్టేషన్ శుభ్రత, భద్రత వంటి అంశాలను వివరంగా పరిశీలించారు.ముఖ్యంగా శాంతి%–%భద్రతల పరిరక్షణకు సంబంధించిన కేసులు, పెండింగ్ %ఖీ×=%లు, పిటీ కేసులు మరియు విచారణలో ఉన్న ఇతర కేసులపై అధికారుల నుండి పూర్తి వివరాలు అడిగి తెలుసుకుని, ప్రతి కేసును చట్టపరమైన నిష్పక్షపాత దిశలో వేగవంతంగా పురోగతి సాధించేలా అవసరమైన సూచనలు జారీ చేశారు.ఎస్పీ బీట్ వ్యవస్థ, రాత్రి పహారా, మొబైల్ పేట్రోలింగ్, సీసీ కెమెరాల పనితీరు, స్టేషన్ భద్రతా చర్యలను ప్రత్యక్షంగా పరిశీలించి, స్టేషన్‌ను సందర్శించే ప్రజలకు సకాలంలో స్పందించే సేవలు అందేలా చూడాలని సిబ్బందికి సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించి వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా ప్రజా సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని కూడా సూచించారు.ఈ సందర్భంలో ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ రోడ్ సేఫ్టీ పై ప్రత్యేకంగా దృష్టి సారించారు. రోడ్డు ప్రమాదాలు చాలావరకు నిర్లక్ష్యం, వేగం, హెల్మెట్ వినియోగం లేకపోవడం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి కారణాల వల్ల జరుగుతున్నాయని పేర్కొన్నారు. “చిన్న జాగ్రత్త %–% ప్రాణాలను కాపాడుతుంది” అని గుర్తుచేస్తూ, హెల్మెట్ ధారణ, సీట్‌బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. ప్రమాదాలను తగ్గించడానికి పోలీసులు నిరంతరం కఠినమైన అమలు చర్యలు తీసుకుంటారని, ప్రజలు కూడా సహకరించాలని మీడియా ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.శాంతి%–%భద్రతల పరిరక్షణలో చిన్న గొడవలు పెద్ద సమస్యలుగా మారకుండా ముందుగానే మూలకారణాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. “కేసుల దర్యాప్తులో నిస్వార్థం, క్రమశిక్షణ అత్యంత ముఖ్యం. ప్రజలకు చేరువగా ఉండే పోలీసింగ్‌ను ప్రతి అధికారి ఆచరిస్తేనే పోలీసుపై నమ్మకం పెరుగుతుంది” అని స్టేషన్ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఆకస్మిక తనిఖీలో సర్కిల్ ఇన్స్పెక్టర్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆపదలో అండగా ఆదిత్య మెడికవర్ డా.పాకనాటి కృష్ణ శ్రవంత్ డాక్టర్ అమూల్య మానవత్వం



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు గుంటూరు జిల్లా :** రోడ్డు ప్రమాదంలో మరణించిన ఉద్యోగి కుటుంబానికి ?2.5 లక్షల సహాయం. భార్యకు అర్హతకు తగ్గ ఉద్యోగం ఇవ్వనున్నట్లు హామీ . వైద్య రంగంలో సేవలతో పాటు మానవతా విలువలను నిలబెట్టే వ్యక్తిగా ప్రసిద్ధి గాంచిన ఆదిత్య మెడికవర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ ఎముకలు%–%కీళ్ల వ్యాధుల నిపుణులు, జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ పాకనాటి కృష్ణ శ్రవంత్ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. గత రెండేళ్లుగా అదే ఆసుపత్రిలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌గా నిబద్ధతతో పనిచేసిన రాధారపు నరేంద్రబాబు ఇటీవలి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలవ్వడం ఆయన కుటుంబాన్ని తీవ్రంగా కుంగగొట్టింది. ఈ ఘటన తెలుసుకున్న డాక్టర్ కృష్ణ శ్రవంత్ శుక్రవారం నరేంద్రబాబు కుటుంబాన్ని పరామర్శించి వారికి రెండున్నర లక్షల చెక్ ను అందించారు.ఆ కుటుంబానికి ఆపత్కాలంలో అండగా నిలిచి, మానవతా హృదయం ఎలాంటిదో చూపించారు.వారికి తక్షణ ఉపశమనం కల్పించేందుకు ?2.5 లక్షల ఆర్థిక సహాయం అందించిన డాక్టర్ శ్రవంత్, నరేంద్రబాబు భార్యను వ్యక్తిగతంగా ధైర్యపరచి, ఆమె అర్హతలకు అనుగుణంగా ఆదిత్య మెడికవర్ హాస్పిటల్‌లో ఉద్యోగం కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ నిర్ణయం కుటుంబానికి తిరిగి నిలబడే బలం, భవిష్యత్తుపై నమ్మకం ఇచ్చిందని హాస్పిటల్ సిబ్బంది పేర్కొన్నారు.తన సంస్థలో పనిచేసిన ఉద్యోగుల పట్ల బాధ్యత, వారి కుటుంబాల పట్ల చూపిన అనుబంధం, ఆపదలో అండగా నిలిచే హృదయం ఇవి అన్ని డాక్టర్ కృష్ణ శ్రవంత్ వ్యక్తిత్వానికే అద్దం పడుతున్నాయి. ఆయన చర్య నరేంద్రబాబు కుటుంబానికి ఆశ అవ్వడమే కాకుండా, సమాజానికి సానుభూతి%–%సేవల విలువలను చాటి చెప్పే గొప్ప సందేశంగా నిలుస్తోందని పలువురు వైద్య వర్గాలు పేర్కొంటున్నారు.ఉద్యోగుల సంక్షేమం, మానవీయ విలువల పరిరక్షణలో ఆదిత్య మెడికవర్ హాస్పిటల్ మరోసారి తన ప్రత్యేకతను నిరూపించుకుంది. వైద్య రంగంలో ఇలాంటి మానుషత్వం అరుదుకు చేరిన ఈ కాలంలో, డాక్టర్ శ్రవంత్ హృదయపూర్వక నిర్ణయం అందరి ప్రశంసలను అందుకుంటోంది. ఈ కార్యక్రమంలో ఆదిత్య మెడికవర్ హాస్పిటల్స్ ఎండి ప్రముఖ న్యూరాలజీ వైద్య నిపుణులు డాక్టర్ అమూల్య ఇతర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

## గ్రీవెన్స్ డే నిర్వహించిన ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్







**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** గుంటూరు జెకెసి కాలేజీ రోడ్డులో ఉన్న తాడికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు, తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ పలువురి అర్జీదారుల సమస్యలపై అక్కడిక్కడే అధికారులతో ఫోన్లో మాట్లాడి పరిష్కారం చేసారు ఈ కార్యక్రమంలో నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# విద్య ద్వారానే దళితులు ,పేద వర్గాలు అభివృద్ధి చెందుతారని, మారుమూల ప్రాంతమైన దుర్గి








విద్య ద్వారానే దళితులు ,పేద వర్గాలు అభివృద్ధి చెందుతారని, మారుమూల ప్రాంతమైన దుర్గి
పరిశర ప్రాంతాలలో బాలబాట ద్వారా విద్యాభివృద్ధికి కృషి చేయుట కార్డ్స్ సంస్థ అభినందనీయమని దుర్గి తహశీల్దార్
జి.కరుణ్ కుమార్ అన్నారు శుక్రవారం పల్నాడు జిల్లా దుర్గి మండలం దుర్గి లోని కార్డ్స్ సంస్థ బాలబాట ఆర్గనైజర్ల సమావేశం దుర్గి ఉపాధి హామీ మీటింగ్ హాల్ నందు జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.
ఈ సమావేశానికి బాలబాట ఏరియా కోఆర్డినేటర్ (ఏ సి ఓ) కుక్కమూడి ప్రమీల అధ్యక్షత వహించారు.
ఈ సందర్భంగా దుర్గి ఎస్సై ఎల్.సుధీర్ కుమార్ మాట్లాడుతూ విద్యా ద్వారానే సమాజంలో అభివృద్ధి చెందుతారని, విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు.
దుర్గి ఎంఈఓ బెంజిమెన్ మాట్లాడుతూ
విద్య ఒక్కటే దళితులు పేద వర్గాలు అభివృద్ధికి మూలమని
ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తున్నామని,. కార్డ్స్ సంస్థ బాలబాట ద్వారా పేద వర్గాల విద్య చైతన్యానికి కృషి చేస్తుందని,డ్రా పౌట్స్ లేకుండా కృషి చేయాలని బాలబాట ఆర్గనైజర్ లను కోరారు.
కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్నాథ్ మాట్లాడుతూ
పేద వర్గాల అభివృద్ధి బాలబాటల ద్వారా గురుకుల పాఠశాలలో చదువుకోవడం కోసం కృషి చేయాలి అన్నారు.
దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ
కార్డ్స్ సంస్థ బాలబాట ద్వారా దళితులు మరియు పేద వర్గాల అభివృద్ధి కోసం వారి యొక్క విద్య కోసం నిరంతరం పాటుపడటం హర్షనీయమని
వారు అందించిన సేవలను కొనియాడారు.బాలబాట ఆర్సిఓ పేరు పోగు ప్రసాద్ మాట్లాడుతూ కార్డ్స్ సంస్థ బాలబాట ద్వారా అందిస్తున్న సేవలు మరువలేనివని అన్నారు.కార్యక్రమం అనంతరం కార్డ్ సంస్థ చైర్మన్ డాక్టర్ ఫ్రాంక్ విశ్వనాథ్ జన్మదిన వేడుకలు సందర్భంగా బర్త్ డే కేకు కట్ చేసి27 మంది బాలబాట డి ఓ ల కు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.

## సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్




**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** తాడికొండ గ్రామం తెలుగు బాప్టిస్ట్ చర్చిలో నిర్వహించిన ఐక్య సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు తాడికొండ నియోజకవర్గ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులకు ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కత్తి మహేష్ కు నివాళులర్పించిన... గార్లపాటి దాసు.

క్రోసూరు. కత్తి మహేష్ కు ప్రశ్న అతని ఆయుధం. అతని పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు డాక్టర్ బాబు జగజీవన్ రామ్ విగ్రహాల సెంటర్ వద్ద కత్తి మహేష్ చిత్రపటమునకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర హానర్బుల్ చైర్మన్ సేవారత్న గార్లపాటి దాసు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కత్తి మహేష్ అంటే ఒక తిరుగుబాటు. ఒక ధిక్కారం. ఒక తెగింపు. సామాజిక ఉద్యమకారునిగా. ఆయన చేసిన కృషి అసమానమైనది. ఒక విద్యావంతునిగా ఆలోచన పరునిగా సామాజిక చింతనపరునిగా నిత్యం బాధితుల కోసం పనిచేస్తూనే ముందుకు సాగాడు. అని గార్లపాటిదాసు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించిన వారు.




Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at D.No: 465, Le Out No 2, Dodleru road, YSR Jagananna Colony, Krosuru, Guntur, Andhra Pradesh - 522410. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com